# 8. నీరు

1. **చెలమలు, ఊటలు అనేవి? (టెట్ – జూలై 2011)**
ఎ) నేలపై పొరకు దిగువన ఉండే నీటి వనరులు
బి) వర్షాకాలంలోని నీటి ప్రవాహాలు
సి) భూమి లోతు పొరల్లోని నీటి వనరులు
డి) ఎడారి ఒయాసిస్‌లోని నీటి వనరులు

2. **“శ్రీ” వరిసాగు పద్ధతి ప్రత్యేకత?**
ఎ) ఎక్కువ ఉత్పాదకత    బి) అధిక దిగుబడి
సి) తక్కువ నీటి ఉపయోగం    డి) తక్కువ కాలంలో పంట చేతికందటం

3. **అతిపెద్ద జంతువు? (టెట్ – జూలై 2011)**
ఎ) ఏనుగు    బి) నీలి తిమింగలం    సి) ఒంటె    డి) జిరాఫీ

4. **భూమి మీద ఉన్న నీరు ఎక్కువగా వేటిలో ఉంది?**
ఎ) సముద్రాలు    బి) నదులు    సి) చెరువులు    డి) బావులు

5. **ఏ నీటికి రంగు, రుచి, వాసన ఉండదు?**
ఎ) కఠినజలం    బి) ఉప్పునీరు    సి) బావి నీరు    డి) మంచి నీరు

6. **మున్సిపాలిటీ నల్లా నుంచి వచ్చే నీటిలో ఏది కలిసి ఉంటుంది?**
ఎ) ఫ్లోరిన్    బి) క్లోరిన్    సి) నత్రజని    డి) ఆక్సిజన్, మిథేన్

7. **కిందివాటిలో మెట్ట పంట?**
ఎ) వరి    బి) చెఱకు    సి) పెసర    డి) పత్తి

8. **భూమిపైనున్న మొత్తం నీటిలో మనం ఉపయోగించటానికి వీలుగా ఎంత శాతం నీరు ఉంది?**
ఎ) 5    బి) 3    సి) 2    డి) 1

9. **ఏది భూగర్భజలం కాదు?**
ఎ) చెరువుల నుంచి లభించే నీరు    బి) బావుల నుంచి లభించే నీరు
సి) బోరు పంపుల నుంచి వచ్చే నీరు?    డి) చెలమల నుంచి లభించే నీరు

10. **నీటిని “సార్వత్రిక ద్రావణి” అని ఎందుకంటారు?**
ఎ) నీటిని అందరూ తాగుతారు కాబట్టి    బి) నీరు అంతటా దొరుకుతుంది కాబట్టి
సి) నీటిలో ఎక్కువ పదార్థాలు కరుగుతాయి కాబట్టి
డి) నీటి ద్వారా చాలా వస్తువులు శుభ్రపరుస్తారు కాబట్టి

SAKSHI

11. రోజుకు కనీసం ఎన్ని గ్లాసుల నీరు త్రాగితే మన ఆరోగ్యానికి మంచిది?
ఎ) 5 బి) 10 సి) 20 డి) 30

12. నాడీ వ్యవస్థ పైన తీవ్రమైన ప్రభావం చూపే కలుషిత నీటిలో ఉండే రసాయనాలు?
ఎ) పాదరసం, సీసం బి) పాదరసం, ఆర్సెనిక్ సి) ఆర్సెనిక్, సీసం డి) పైవన్నీ

13. ఏ వ్యాధి వచ్చిన వారి ఎముకలు ధృడత్వం కోల్పోయి వంకరపోతాయి?
ఎ) ఫ్లోరోసిస్ బి) డిఫ్తీరియా సి) ట్యూబర్ కోలసిస్ డి) డయేరియా

14. వర్షాకాలంలో కలుషిత నీరు త్రాగడం ద్వారా వచ్చే వ్యాధి?
ఎ) గొంతువాపు వ్యాధి బి) ధనుర్వాతం సి) అతిసార వ్యాధి డి) పచ్చకామెర్లు

15. నీటిలోని బాక్టీరియాను చంపడానికి బావులలో ఏ రసాయనం కలుపుతారు?
ఎ) సోడియం హైడ్రాక్సైడ్ బి) పొటాషియం పర్మాంగనేట్
సి) మెగ్నీషియం ఆక్సైడ్ డి) సల్ఫర్ డై ఆక్సైడ్

16. మడ్డి నీటిని కదలకుండా కొన్ని గంటలు అలాగే ఉంచితే మట్టి కణాలు అడుగుకు చేరుకుంటాయి. దీనిని ఏమంటారు?
ఎ) సెడిమెంటేషన్ బి) ఫిల్టరేషన్ సి) క్లోరినేషన్ డి) పంపింగ్

17. తేర్చడాన్ని వేగవంతం చేయాలంటే మడ్డిగానున్న నీటికి ఏది కలపాలి?
ఎ) పటిక బి) క్లోరిన్ సి) బ్లీచింగ్ పౌడర్ డి) పైవన్నీ

18. దోమల గుడ్లను తినే చేపలు?
ఎ) స్టార్ ఫిష్ బి) మాండరిన్ ఫిష్ సి) గాంబూసియా ఫిష్ డి) ర్యాట్

19. రక్షిత మంచినీటి పథకం వ్యవస్థలో రిజర్వాయర్ నుంచి ఫిల్టర్ బెడ్స్‌కు వచ్చిన నీటిని మొదట ఏ ప్రక్రియలో శుభ్రపరుస్తారు?
ఎ) తేర్చడం బి) వడపోయడం
సి) క్లోరినేషన్ డి) పంపుచేయడం

20. రక్షిత మంచినీటి పథకం వ్యవస్థలో భాగంగా చేసే వడపోసే ప్రక్రియలో నీటిలోని దుర్వాసన కాలుష్య కారకాలను గ్రహించి శుభ్రపరిచేది?
ఎ) క్లోరిన్ బి) బొగ్గు సి) బ్లీచింగ్ పౌడర్ డి) పటిక

21. నీటిలో ఉన్న సూక్ష్మజీవులను చంపేది?
ఎ) పటిక బి) క్లోరిన్ వాయువు సి) బ్లీచింగ్ పౌడర్ డి) బి, సి

22. నీటిలో ఉన్న బాక్టీరియా, వైరస్‌లను చంపే కిరణాలు?
ఎ) అల్ట్రావైలెట్ కిరణాలు బి) ఇన్‌ఫ్రారెడ్ కిరణాలు
సి) × –కిరణాలు డి) రేడియేషన్ కిరణాలు

23. యమునా నది ఒడ్డున ఉన్న నగరం?

ఎ) లక్నో  బి) కాన్పూర్  సి) ఢిల్లీ  డి) పైవన్నీ

24. ఈగల ద్వారా వచ్చే వ్యాధి?

ఎ) మలేరియా  బి) టైఫాయిడ్  సి) డెంగ్యూ  డి) చికెన్ గున్యా

25. కిందివాటిలో దోమ జన్మ క్రమం?

ఎ) డింభకాలు – గుడ్లు – ప్యూపాలు – దోమలు

బి) గుడ్లు – ప్యూపాలు – డింభకాలు – దోమలు

సి) ప్యూపాలు – గుడ్లు – డింభకాలు – దోమలు

డి) గుడ్లు – డింభకాలు – ప్యూపాలు – దోమలు

**జవాబులు**

1) సి 2) సి 3) బి 4) ఎ 5) డి 6) బి 7) సి 8) డి 9) ఎ 10) సి 11) బి 12) డి 13) ఎ 14) సి 15) బి 16) ఎ 17) ఎ 18) సి 19) ఎ 20) బి 21) డి 22) ఎ 23) సి 24) బి 25) డి

SAKSHI